బైక్‌లు ఢీకొని ఇద్దరి మృతి

మన తెలంగాణ / షాబాద్ : షాబాద్ మండలం సంకేపల్లి గూడ గ్రామ గేట్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం...అస్సాంకు చెందిన బినయ్ సింగ్ బైక్‌పై మల్లారెడ్డి గూడ వైపు నుంచి తప్పు మార్గంలో వస్తుండగా, ఎదురుగా షాబాద్ నుంచి చన్వెల్లి వెళ్తున్న పల్లె రాజమల్లయ్య బైక్‌ను ఢీకొట్టాడు ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. బినయ్ సింగ్ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన రాజమల్లయ్యను 108 అంబులెన్స్‌లో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనపై షాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

IDBI BANK ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, డి. నెం. 5-9-89/1 మరియు 2, చాపెల్ రోడ్, హైదరాబాద్- 500001, తెలంగాణ. www.idbibank.in, Email: dv.krishna@idbi.co.in

అమ్మకం నోటీసు

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

అనుబంధం- IV- A (రూల్ 8 (6) మరియు రూల్ 9 (1) నిబంధనలను చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (రూల్స్)లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్** యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదవ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తులను **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్** యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్‌గా అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనము చేసుకొని **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెందిన బకాయి మొత్తము (దిగువ షెడ్యూల్‌లో వివరించిన విధంగా) సెక్యూర్డ్ క్రెడిటార్ రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి దిగువ తెలిపిన విధంగా ఒక్కొక్క ఆస్తికి ఎదురుగా తెలిపిన రిజర్వు ధర మరియు బయానాతో పాటు మరియు వసూలు చేసుకొనుటకు సదరు ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో"** మరియు **"ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన **తేది : 17 అక్టోబర్, 2026**న అమ్మబడును.

విద్దు దాఖలుమెంట్ అమ్మకపు తేది	అక్టోబర్ 01, 2026 నుండి
తనిఖీ తేది	ముందస్తు అభ్యర్థనతో ప్రతి పని దినమున 02 అక్టోబర్, 2026 నుండి 14 అక్టోబర్, 2026 న ఉ. 10.30 గం.ల నుండి సా. 5.00 గంటల వరకు.
విద్దు దాఖలు కొరకు ఆఖరు తేది	15 అక్టోబర్, 2026
విద్దు తెరచు తేది	16 అక్టోబర్, 2026
ఇ-వేలం తేది మరియు సమయం	17 అక్టోబర్, 2026 ఉ. 10.30 గం.ల నుండి ఉ. 11.30 గం.ల వరకు
రుణగ్రహీత(లు) ల పేరు (లు)	శ్రీమతి సామబిందు ముళ్లపూడి (రుణగ్రహీత) మరియు శ్రీ రవితేజ ముళ్లపూడి (సహ-రుణగ్రహీత)
తనఖాదారు (లు)/ హామీదారు (లు) ల పేరు	శ్రీమతి సామబిందు ముళ్లపూడి మరియు శ్రీ రవితేజ ముళ్లపూడి
బకాయి మొత్తం	**29.09.2026** నాటికి బకాయి రూ. **2,02,84,430.54** (రూపాయలు రెండు కోట్ల రెండు లక్షల ఎనభై నాలుగు వేల నాలుగు వందల ముప్పై మరియు పైసలు యాభై నాలుగు మాత్రమే) ప్లస్ చక్ర వడ్డీపై ఒప్పంద రేటు వంతున దానిపై వర్తించు వడ్డీ, అనుషంగిక ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు.

సేల్ టీడ్ నెం.10918 ఆఫ్ 2024 మరియు తేది.20.11.2024 ప్రకారం శ్రీమతి సామబిందులచే ఆస్తి సొంతమైనది.

క్రమ సం.	ఆస్తి వివరాలు	రిజర్వు ధర	బయానా
1	మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, (నాగారం మున్సిపాలిటీ (క్రింద) రాంపల్లి గ్రామం, లాండ్‌మార్క్ శివారు వద్ద సర్వే నెం.లు 277 నుండి 285 లోని 612 చ.గ.లు లేదా 511.63 చ.మీ.ల మొత్తం విస్తీర్ణం, 204 చ.గ.ల విస్తీర్ణం, ప్లాట్ నెం.387 తూర్పు భాగం మరియు 408.0 చ.గ.ల విస్తీర్ణం, ప్లాట్ నెం.386 యావత్తు.	Rs.1,53,00,000/-	Rs.15,30,000/-

దిశలు	సరిహద్దులు
ఉత్తరం	30' వెడల్పు రోడ్డు
దక్షిణం	ప్లాట్ నెం.424 & 425
తూర్పు	40' వెడల్పు రోడ్డు
పడమర	ప్లాట్ నెం.387 పడమర భాగం

అస్తి లొకేషన్ 17.459209, 78.621265

సంక్షిప్త నిబంధనలు:

1. ఆస్తికి గల విద్దర్లు చెల్లింపు దృవీకరణలతో పాటు పైన తెలిపిన చిరునామాలో అధీకృత అధికారికి వ్యక్తిగతముగా కెపైసి పత్రములు (ఫోలో గుర్తింపు మరియు నివాస గుర్తింపు) అనగా పాన్ కార్డ్ (తప్పనిసరి), ఆధార్ కార్డ్, పాస్‌పోర్ట్, ఓటరుఐడి కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ మొగైనవి వాటితో పాటు దాఖలు చేయవలెను. వేలములో పాల్గొను దరఖాస్తు యొక్క ఆన్‌లైన్ దాఖలు అనుమతించబడదు మరియు తిరస్కరించబడును. విద్దరు అవసరమైన పత్రములతోపాటు విద్దును మరియు పూర్తి చేసిన ఫార్మాట్‌లను వ్యక్తిగతముగా పైన తెలిపిన చిరునామా వద్ద అధీకృత అధికారిని (AO) సంద్రంంచి దాఖలు చేయవలెను. ధరావత్తు సొమ్మును ఖాతా నెం.872349150100026, IFSC Code: IBKL0000872, బ్రాంచ్ పేరు: **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, జాబ్లీ హిల్స్ బ్రాంచ్, హైదరాబాద్** వారికి **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్** పేరున కేవలం RTGS ద్వారా చెల్లించవలెను. అట్టి అస్తికి గల విద్దర్లకు ధరావత్తును ఎటువంటి వడ్డీ చెల్లించరు. విద్దు దాఖలు చేసిన తేదువాత విద్దర్లు ఇ-వేలములో పాల్గొన లేక పోయినచో అట్టి ధరావత్తు రద్దు అగును. విద్దు తెరచు తేదీ నుండి **3 రోజుల** వరకు ముగ్గురు అత్యధిక విద్దర్ల ధరావత్తును AO నిరిపిచేసారు.
2. సదరు తేదీ నాటికి మరియు ఆకుముందు ఏవైనా బకాయిల (చట్టబద్ధ లేదా ఇతర విధములైన)ను AO బాధ్యత వహించరు మరియు బకాయిలతో కలుపుకొని చెల్లించలేకపోయినచో విజేత విద్దరు చేసిన అస్తిని ఐబిబి చేయు సమయంలో ప్రభావితమగును మరియు అట్టి బకాయిలను విజేత కొనుగోలుదారు మాత్రమే భరించవలెను. వీటిపై సరియైన సమాచారం ఏర్పాటు చేయుటకు ఐబిబి వారు ఎటువంటి బాధ్యత వహించరు. అంతేగాక స్థిరాస్తుల ఐబిబి కొరకు అవసరమైన వ్యయములు అనగా స్టాంప్ డ్యూటి, రిజిస్ట్రేషన్, ఖర్చులు, పన్ను బకాయిలు ఏవైనా ఉంటే మొగు వాటిని విజేత విద్దర్ భరించుట అవసరము.
3. చట్ట ప్రకారం ఎవైనా అధికారుల నుండి బకాయిల కొరకు లేదా ఏవైనా అనుమతుల సేకరించుట కొరకు లేదా స్థిరాస్తుల విషయంలో ఏవైనా తప్పిదములు/ తీసివేతలు/ వ్యత్యాసములు కొరతలు మొగు వాటి గురించి AO మరియు **ఐబిబి బ్యాంక్ లిమిటెడ్** వారు కాని బాధ్యత వహించరు. ఈ అమ్మకం ప్రకటనలో ఏవైనా తప్పిదములు లేదా వ్యత్యాసాలు లేదా తీసివేతలకు కూడా AO మరియు **ఐబిబి బ్యాంక్ లిమిటెడ్** వారు కాని బాధ్యత వహించరు.
4. ఎటువంటి ముందస్తు కారణం తెలుపకుండా అస్తి విద్దు లేదా ఏవైనా విద్దు స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు AO కు పూర్తి హక్కులు కలవు. ఒకవేళ అస్తి విద్దు నిరాకరించినను AO చట్టంలోని సూచించిన విధానములో అస్తులను ఏవైనా మార్గంలో అమ్ముటకు హక్కులు కలిగివున్నారు.
5. అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు **ఐబిబి బ్యాంక్** వారి వెబ్‌సైట్ అనగా **www.idbibank.in**. కు అనుసంధానం చేస్తూ రెఫర్ చేయడమైనది. ఏవైనా స్పష్టతల కొరకు అస్తిగల పార్టీలు **శ్రీ వెంకట కృష్ణారెడ్డి దేవిరెడ్డి, DGM (EDI: 040-67694177, ఇ-మెయిల్: dv.krishna@idbi.co.in)** మరియు **శ్రీ గోకుల కృష్ణన్ E M, AGM (సెల్: 9003406793), ఇ-మెయిల్: em.gokulakrishnan@idbi.co.in.** ఇ-వేలం సపోర్ట్ కొరకు **మిస్ బి ఎం సుష్మిత/ శ్రీమతి పూజా ఎం.** ల్యాండ్ ఫైర్ : 080-45982100, మొబైల్: 8951944383, 9686196751. ఇ-మెయిల్: sushmitha.b@antaressystems.com/ pooja.m@antaressystems.com, వెబ్‌సైట్: https://www.bankeauctions.com, అంతరస్ సిస్టమ్స్ లిమిటెడ్, "హోంగసను" నెం. 137/3, బెంగళూరు- మైసూర్ రోడ్, మెట్రో పిల్లర్ పి-696 ఎదురుగా, కెంగేరి, బెంగళూరు-560060.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, (ది రూల్స్) ప్రకారం చట్టబద్ధ నోటీసులు

రుణగ్రహీత మరియు తనఖాదారు అయిన **శ్రీమతి సామబిందు ముళ్లపూడి మరియు శ్రీ రవితేజ ముళ్లపూడి** లకు తెలియజేయడమేమనగా సదరు రూల్స్‌లోని రూల్ 9(1) క్రింద బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఈ నోటీసు తేది నుండి **15 రోజుల** తరువాత పైన తెలిపిన స్థిరాస్తి విక్రయించబడును. అయినప్పటికీ రుణగ్రహీత/ తనఖాదారు(ల)/ హామీదారు(లు) పూర్తి బకాయి మొత్తం **తేది 29.09.2026** నాటికి **రూ. 2,02,84,430.54 (రూపాయలు రెండు కోట్ల రెండు లక్షల ఎనభై నాలుగు వేల నాలుగు వందల ముప్పై మరియు పైసలు యాభై నాలుగు మాత్రమే)** ప్లస్ చక్ర వడ్డీపై ఒప్పంద రేటు వంతున దానిపై వర్తించు వడ్డీ, అనుషంగిక ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు చెల్లించి, స్వాధీనం చేసుకున్న స్థిరాస్తిని తిరిగి పొందగలరు. ఒకవేళ రుణగ్రహీత/ తనఖాదారు/ హామీదారు(లు) ఈ నోటీసు తేది నుండి **15 రోజుల** లోగా డిమాండ్ చేసిన విధంగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించులలో విఫలమైనచో సంబంధిత రుణగ్రహీత/ తనఖాదారుల యొక్క స్థిరాస్తిని పైన తెలిపిన విధముగా బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా విక్రయించుటకు అధీకృత అధికారికి పూర్తి స్వేచ్ఛ కలదు.

తేది: 01 అక్టోబర్, 2026, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, IDBI బ్యాంక్ లిమిటెడ్

నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

కొడంగల్‌లో పర్యటించిన లా అండ్ ఆర్డర్ డీజీ మహేష్‌భగవత్

మన తెలంగాణ/దౌల్తాబాద్: రాష్ట్ర లా అండ్ ఆర్డర్ డీజీ మహేష్ భగవత్ బుధవారం రోజు కొడంగల్‌లో పర్యటించారు. కొడంగల్ సర్కిల్ పరిధిలోని కొడంగల్, బొంరాస్‌పేట్ మరియు దుద్యాల పోలీస్‌స్టేషన్‌లను పరిశీలించారు. కొడంగల్, బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లను పరిశీలించిన డీజీ పోలీస్‌స్టేషన్‌లలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయా పోలీస్ స్టేషన్‌లు మరియు సీఐ కార్యాలయంలో కొనసాగుతున్న నిర్మాణ పనులు, గదుల ఏర్పాటు, సిబ్బందికి కల్పిస్తున్న మౌళిక వసతులు, కార్యాలయ విభాగాలు మరియు ఇతర సౌకర్యాలతో పాటు వివిద అంశాలను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందికి అవసరమయిన మౌళిక వసతులతో పాటు మెరుగైన పని వాతావరణం కల్పించే విదంగా కార్యాలయాల భవనాలను రూపొందించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. గదుల అవసరాలకు అనుగుణంగా అవసరమైన విదంగా నిర్మాణాలలో మార్పులు చేర్పులు చేయాలని, అవసరమైన చోట అదనపు సౌకర్యాలు కల్పించాలని మరియు నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. నిర్మాణ పనులలో వేగం పెంచాలని నిర్ణీత గడువులోగా భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. భవనాల నిర్మాణ పనులలో వినియోగించే మెటీరియల్ నాణ్యత, పనుల పర్యవేక్షణ, విద్యుత్ మరియు నీటి సరాఫరా, పారిశుద్యం మరియు సిబ్బంది వినియోగానికి అనుగుణంగా గదుల నిర్మాణం తదితర అంశాలను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లు భద్రంగా మరియు సౌకర్యవంతంగా ఉండేటట్లు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తద్వార ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా ఉండాలని సంబందిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యతగా వేగవంతంగా గడువులోగా పూర్తయ్యే విదంగా చర్యలు తీసుకోవాలిన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా, అదనపు ఎస్పీ రాజేష్‌మీనా, డీఎస్పీ శ్రీనివాస్, సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్సైలు వెంకటరమణ, సత్యనారాయణ, శ్రీశైలం, వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసవం అనంతరం.. తల్లీ శిశువు మృతి

తాండూరు ఎంసీహెచ్ విషాద ఘటన : వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబీకుల ఆరోపణ

మన తెలంగాణ/తాండూరు: ప్రసవం కోసం ఆసుపత్రికి వచ్చిన గర్భిణి, ప్రసవం అనంతరం పుట్టిన ఆడ శిశువుతో సహా మృతి చెందడంతో తాండూరు మాతా శిశు ఆసుపత్రిలో విషాదం నెలకొంది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తల్లీ, శిశువు మృతి చెందారని కుటుంబీకులు ఆరోపించారు. ఈ ఘటన బుధవారం చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు మండలం జినుగుర్తికి చెందిన బాలమణికి కర్ణాటక రాష్ట్రం సేడం తాలూకా అనంతపూర్కు చెందిన రాజుతో కొన్నేళ్ల క్రితం వివాహమైంది. తొమ్మిది నెలల గర్భిణిగా ఉన్న బాలమణిని ప్రసవం కోసం బుధవారం కుటుంబ సభ్యులు తాండూరులోని మాతా శిశు ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఉదయం వైద్యులు ప్రసవం నిర్వహించగా.. కొద్దిసేపటికే బాలమణి, పుట్టిన ఆడ శిశువు మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన జరిగిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ ప్రవీణ్కుమార్‌రెడ్డి, యాలాల ఎస్ఐ విఠల్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. 8వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ జావిద్ కూడా ఆసుపత్రికి చేరుకుని ఘటనపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, కౌన్సిలర్ వైద్యులతో వాగ్వాదానికి దిగారు. మరోవైపు ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకుని విచారణ చేపడతామని ఆసుపత్రి అధికారులు తెలిపారు. మృతి ఘటనకు దారితీసిన కారణాలపై విచారణ అనంతరం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఆస్తి వివాదం.. అన్నను హతమార్చిన తమ్ముడు

మన తెలంగాణ / బంట్వారం: ఆస్తి విషయంలో అన్నదమ్ముల మధ్య జరిగిన గొడవ విషాదానికి దారితీసింది. క్షణికావేశంలో తమ్ముడు తన అన్నపై వ్యవసాయ పనులకు ఉపయోగించే కమ్మకత్తితో దాడి చేయడంతో అన్న మృతి చెందిన ఘటన బంట్వారం మండలంలోని బొపునారం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఈ ఘటనతో గ్రామంలో కలకలం రేగింది.పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. బొపునారం గ్రామానికి చెందిన ఐలాపురం రమేష్ (38), అతని తమ్ముడు ఐలాపురం మల్లేశం (34) మధ్య కొంతకాలంగా ఆస్తి విషయంలో వివాదం కొనసాగుతోంది. బుధవారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఇద్దరి మధ్య మరోసారి గొడవ జరిగింది. తొలుత మాటామాటాగా ప్రారంభమైన వివాదం తీవ్ర రూపం దాల్చింది. ఈ క్రమంలో మల్లేశం క్షణికావేశానికి లోనై కమ్మకత్తితో రమేష్‌పై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాల కారణంగా రమేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.సమాచారం అందుకున్న బంట్వారం ఎస్ఐ విమల సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కుటుంబ సభ్యులు, స్థానికులను విచారించి వివరాలు సేకరించారు. అనంతరం ధరూర్ సీఐ రఘురామ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఘటనకు సంబంధించి మల్లేశంను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆస్తి వివాదమే ఘటనకు కారణమా, మరేదైనా కారణం ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ విమల తెలిపారు. కేసు నమోదు చేసి పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

భారీగా మత్తు పదార్థాల పట్టివేత

- 80 గ్రాముల మెథాంఫెటమైన్, 4 ఎల్ఎస్‌డీ బ్లాట్స్

స్వాధీనం - ముగ్గురు అరెస్ట్, ఇద్దరు పరారీ

మన తెలంగాణ /శంషాబాద్: శంషాబాద్‌లో మత్తు పదార్థాల విక్రయానికి పాల్పడుతున్న ముఠాను ఆర్జీఐఏ పోలీసులు పట్టుకున్నారు. సంపత్‌నగర్ రోడ్డులోని హెచ్ఎండీఏ నర్సరీ సమీపంలో సోమవారం నిర్వహించిన తనిఖీల్లో ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి 80 గ్రాముల మెథాంఫెటమైన్, 4 ఎల్ఎస్‌డీ బ్లాట్స్, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన వారిలో సయ్యద్ నయీద్ హుస్సేన్ అలియాస్ లంబా (38), మహమ్మద్ ఇమ్రాన్ అలియాస్ ఘకూర్ (32), రహ్మానుద్దీన్ అలియాస్ లాలా (29) ఉన్నారు. పోలీసుల దర్యాప్తులో బెంగళూరుకు చెందిన పెడ్లర్ జుంషెడ్ నుంచి డ్రగ్స్ తెప్పించి స్థానికంగా విక్రయిస్తున్నట్లు వెల్లడైనట్లు తెలిపారు.ఈ కేసులో ప్రధాన పెడ్లర్ జుంషెడ్‌తో పాటు సబ్ పెడ్లర్ సయ్యద్ జోహైర్ మెహదీ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. లంబాపై 270కు పైగా చోరీ కేసులు, ఇమ్రాన్‌పై మూడు ఎన్‌డీపీఎస్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు.ఈ ఘటనపై ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్‌లో ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని, మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, నిల్వకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఏసీపీ వి. శ్రీకాంత్ గౌడ్ ప్రజలను కోరారు.

అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

మన తెలంగాణ/ ఆమనగల్లు : ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ నేనావత్ పత్య నాయక్ బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయిని కలిసి వినతిని అందించారు . హెచ్ఎండీఏ, ఇతర వనరుల ద్వారా సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మౌలిక వసతుల అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. శ్రీశైలం, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

మెదక్ మున్సిపాలిటీ కార్యాలయం, మెదక్ జిల్లా

ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

(1) e-NIT Nos. E1/MCM/Welcome to Medak Lighting Podium & Park/SDF/2024-25 (3rd Call), తేది: 30.09.2026. (2) e-NIT Nos. E1/MCM/ I Love Medak Lighting Podium/Park/SDF/2024-25, తేది: 30.09.2026.
మరిన్ని వివరాలకు: Tender.telangana.gov.in పై పొందవచ్చును. ఏదైనా ఇతర సమాచారం కోసం కమిషనర్ లేదా ఇంజినీర్, మెదక్ మున్సిపాలిటీ వారిని ఫోన్ నెం. 9154293322, 9154293336, 6303678200లపై సంప్రదించవచ్చును. టెండర్లను రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు కమిషనర్‌కు పూర్తి అధికారం కలదు.
సం/- కమిషనర్, మెదక్ మున్సిపాలిటీ
DIPR RO NO. 10889-PP/CL/ADVT/2026-27, Dt: 30.09.2026

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ (SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2))
రిజిస్టర్డ్ ఆఫీస్: కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, 27 బిసి, సి-27, జి-బ్లాక్, బాంద్రా (తి), ముంబయి-400051. బ్రాంచ్ ఆఫీస్: 72 అంతస్తు, ప్లాట్ నెం. 7, సెక్టార్-125, నోయిడా, ఉత్తర ప్రదేశ్ - 201313.

దిగువ రుణగ్రహీత(లు) **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** నుండి రుణాలు పొందారు. బకాయిలను చెల్లించడంలో విఫలమైనందున, ఈ రుణం ఎన్‌పిఎగా వర్గీకరించబడింది. సెక్షన్ 13(2) కింద చిరస్మరణ తెలిసిన రుణదాతకు సెలీసు జారీ చేయబడింది కాని అందుబాటులోకపోయింది, అందువల్ల సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) క్రింద ప్రత్యామ్నాయ సర్వీస్‌గా ప్రచురించబడింది.

రుణగ్రహీత(లు)/రుణ ఖాతా నెం.	రుణదాత చేసి, కేటాయింపు తేది, డిమాండ్ తేది & మొత్తం
శ్రీమతి మరియం పాపిట్టిన భవాని, శ్రీ యూసఫ్ కాపిట్టి చొప్పరి, A/c: 211HYB34483	PCHFL MG (Dec-24) (హైదరాబాద్ & సౌత్ ఫైనాన్స్ బ్రాంచ్) / 27.12.2024 / 25.08.2026 / రూ. 20,29,259

తనఖాపెట్టిన ఆస్తి వివరణ: రంగారెడ్డి జిల్లా, కైలాష్ నైరుతాంత్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి సర్కిల్ మరియు మండలం ప్రస్తుత మౌలా అలీ గ్రామం, మేడ్చల్ జంగ్ రాజీవ్ రహదారి నం. 367/1 మరియు 367/లలో ప్లాట్ నెం. 79లో నిర్మించిన 715ఎం చ.గ.ల భూమిలో 35.75 చ.గ.లు లేదా 29.88 చ.మీ.ల విస్తీర్ణము రాతిపై అభివృద్ధిలలతో కలిసి జాయింట్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో సహా 970 చ.అ.ల బిల్ట్ ఏరియా కలిగిన సాలు ప్రియ కొలివ్స్‌లో నిలువబడే బిల్డింగ్ కాంప్లెక్స్‌లో 42 అంతస్తుల ఫ్లాట్ నెం. 401 యావత్తు ఉమ్మడి భాగ ప్రదేశము, దక్షిణం భాగ ప్రదేశము, పడమర: కారిడార్, తనఖాదారు పేరు: శ్రీ మహేర్ రాజ్ కుమార్ బొప్పరి తండ్రి శ్రీ రూపన్ కాపిట్టి బొప్పరి & శ్రీమతి మరియం పాపిట్టి భవాని భర్త శ్రీ మహేర్ రాజ్ కుమార్ బొప్పరి.

సదరు నోటీసు తేది నుండి 60 రోజులలో చెల్లించే బకాయిలకు వడ్డీతో పాటు ఫైల్ తెలిపిన బకాయిలకు చెల్లించని పక్షంలో సూచించబడినది. అలా చేయడంలో విఫలమైతే, SARFAESI చట్టం ప్రకారం సెక్యూర్డ్ అప్పులను బ్యాంక్ స్వాధీనం చేసుకుంటుంది. సెక్షన్ 13 (8) ప్రకారం, అమ్మకంలోపలి కాలపరిమితిలోపు మీరు సెక్యూర్డ్ అప్పులను విడిపించుకోవచ్చును. సెక్షన్ 13 (13) ప్రకారం, బ్యాంక్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా సెక్యూర్డ్ అప్పులను అమ్మడం, లీజు లేదా మరే ఇతర మార్గంలో బదిలీ చేయరాదు మీరు హెచ్చరించబడినది.
తేదీ: 01.10.2026, ప్రదేశం: తెలంగాణ అధీకృత అధికారి, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తరపున

డిప్యూటీ కమిషనర్ కార్యాలయం
ఘట్‌కేసర్ సర్కిల్-06, ఉప్పల్ జోన్, MMC
Lr.No. 344/MMC/SWM/GHAT/06/2026-27 తేదీ: 30.09.2026

ఆసక్తి వ్యక్తీకరణ

ఘట్‌కేసర్ సర్కిల్ వారు ఈ దిగువ ప్రదేశాలలో బిల్ట్, ఆపరేట్ & ట్రాన్స్‌ఫర్ (BOT) పద్ధతిలో పి & యూజ్ కాంపొనెంట్ కొరకు వ్యక్తిగత నిరుద్యోగ యువతీ/ యువకుల/ ఏజెన్సీల/ సంస్థల నుండి ఆసక్తి వ్యక్తీకరణను ఆహ్వానిస్తోంది: **1.** రాంపల్లి అంబేద్కర్ చౌరస్తా; **2.** నాగారం మెయిన్ రోడ్డులో పెద్ద కప్పు నాలా ప్రక్కన (ఎడమ వైపు).; **3.** నాగారం మెయిన్ రోడ్డులో పెద్ద కప్పు నాలా ప్రక్కన (కుడి వైపు).; **4.** ఎదులాబాద్ రోడ్డులో, ఘట్‌కేసర్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ప్రక్కన.; అనుభవం ఉన్న ఆసక్తిగల కన్సల్టెంట్లు/ ఏజెన్సీలు/ సంస్థలు తక్కింది వాటిని దాఖలు చేయాలి : **1.** కవరింగ్ లెటర్, **2.** బిడ్డర్ వెల్లడాలు అయ్యి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, **3.** పాన్ కార్డ్, GST, **4.** ఇదే తరహా పని నిర్వహించిన వివరాలు, **5.** మానవ వనరులు / సాంకేతిక వనరుల వివరాలు, **6.** ఆర్థిక/టర్నోవర్ వివరాలు, **7.** వర్క్ ఆర్డర్/పూర్తయిన సర్టిఫికేట్, **8.** ఇతర సంబంధిత డాక్యుమెంట్లు కన్సల్టెంట్లు / ఏజెన్సీలు / సంస్థలను అర్హులుగా నిర్ధారించడానికి పిడి ఎన్నలప్‌లలో దాఖలు చేయాలి.
కన్సల్టెంట్లు/ సంస్థలు/ ఏజెన్సీలు తమ సంబంధిత అనుభవ డాక్యుమెంట్లను మరియు అన్ని ఇతర డాక్యుమెంట్లను **04.10.2026** తేదీన **ఉ. 11.00** గంటలకు లేదా అంతకంటే ముందుగా, ఘట్‌కేసర్ సర్కిల్-06, డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో దాఖలు చేయాలి. వాటిని అదే రోజు ఉ. 11.30 గంటలకు తెరవబడతాయి.
సం/- డిప్యూటీ కమిషనర్, ఘట్‌కేసర్-06, ఉప్పల్ జోన్, MMC.
DIPR RO NO. 10949-PP/CL/ADVT/2026-27, Dt: 30.09.2026

కాస్పియన్ కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్
CIN: L74110TG2011PLC162524
రిజిస్టర్డ్ ఆఫీస్: ఎస్-ఫ్లాట్, 105, మొదటి అంతస్తు, సూర్య టవర్స్, సర్దార్ పటేల్ రోడ్, నిసిందాబా